క్లుప్తంగా

నేడు 'మన ఊరికి మన చంద్రశేఖరన్న'

పెద్దదోర్నాల: మండల పరిధిలోని గంటవాని పల్లె, కొత్తూరు, కటకానిపల్లె, చింతల అగ్రహారం గ్రామాల్లో మన ఊరికి మన చంద్రశేఖరన్న కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు గంటవానిపల్లె, 11 గంటలకు కొత్తూరు, మధ్యాహ్నం 2 గంటలకు కటకానిపల్లె, సాయంత్రం 4 గంటలకు చింతల అగ్రహారం గ్రామాల్లో నిర్వహించే ప్రచార కార్యక్రమంలో యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని పేర్కొంటారని చెప్పారు.

నేడు అన్నా ఎన్నికల ప్రచారం

మార్కాపురం రూరల్: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం సాయంత్రం 4 గంటలకు మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని ఆ పార్టీ నాయకుడు పోరెడ్డి చెంచిరెడ్డి తెలిపారు. రాజుపాలెం, పెద్దయాచవరం, మొద్దులపల్లి, మన్నెవారిపల్లి, నాయుడుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలతో మమేకమవుతారని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ


వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ ఎస్సై నాయక్

మార్కాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం మండలం కోమటికుంట వద్ద రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. అనుమతి లేకుండా నగదు, బంగారం, ఇతర వస్తువులు తీసుకెళ్తూ పట్టుబడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ముగిసే వరకూ నిరంతరం వాహనాలపై నిఘా ఉంటుందన్నారు.


తాళ్లూరు: సన్మానం అందుకుంటున్న అర్చకుడు ప్రసాదరావు


పొదిలి: కవి సమ్మేళనంలో అతిథులను సన్మానిస్తున్న విజయలక్ష్మి దంపతులు


ముండ్లమూరు: పెదఉల్లగల్లులో పూజలు చేస్తున్న భక్తులు

షడ్రుచుల సమ్మేళనం.. సంస్కృతికి ప్రతిరూపం

- ఘనంగా తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలు
- ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేసిన వేద పండితులు, అర్చకులు
- కుంకుమ బండ్లతో ఆలయాలకు చేరుకుని పూజలు చేసిన రైతులు

మార్కాపురం టౌన్: క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను మార్కాపురం నియోజకవర్గ ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మార్కాపురంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో చైర్మన్ కేశవరావు ఆధ్వర్యంలో అర్చకులు మల్లికార్జునశర్మ, అప్పనాచార్యులు పంచాగ శ్రవణం చేశారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

■ కొనకనమిట్ల: ఈ ఏడాది పంటలు ఆశించిన స్థాయిలో పండటంతో మండలంలోని రైతన్నలు ఉత్సాహంగా పండగ చేసుకున్నారు. కొత్త సంవత్సరం, కొత్త సేద్యం అంటూ ఏరువాక సాగే ఆనవాయితీని కొనసాగించారు. ఎడ్ల బండ్లతో ఆలయాలకు చేరుకుని పూజలు చేశారు.

■ తర్లుపాడు: రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు రమణాచార్యులు, రమణయ్య, ఓరుగంటి పవన్‌శర్మ, ప్రసాద్ పూజల అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. స్వామివారి గ్రామోత్సవం వైభవంగా సాగింది. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొట్టి జగన్‌బాబు, ఈర్ల వెంకటయ్య, కొలగట్ల భాస్కర్ రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, సీహెచ్ శ్రీనివాసులు, వెలుగు వెంకటేశ్వర్లు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

■ పొదిలి/పొదిలి రూరల్: నగర పంచాయతీ పరిధిలోని కంభాలపాడులో బెల్లంకొండ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం అంకాలమ్మ ఆలయం ఆవరణలో ఉగాది పర్వదినాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కవి సమ్మేళనం అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. జిల్లా రచయితల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమరావు, తెలుగు పండితురాలు హేమమంజుల, కవులు వెన్నెల మల్లిఖార్జున, తేళ్ల అరుణ, పంచాంగ శ్రవణం చేసిన బుర్రి శ్రీనివాసులును కళాశాల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి, శ్రీనివాసరావు దంపతులు ఘనంగా సన్మానించారు. యువ రచయత కొంకాల రామమోహనరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ ధర్మారావు, బద్దుల లక్ష్మయ్య, మద్దూరి శ్రీనివాసలు, తోట శ్రీనివాసులు, దిబ్బారెడ్డి పాల్గొన్నారు. పొదిలి మండలంలోని గ్రామాల్లో భక్తులు ఉగాది పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

ముండ్లమూరు: శ్రీక్రోధి నామ తెలుగు సంవత్సరం సందర్భంగా ఉగాది వేడుకలు మంగళవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులను కలవడంతో తమ పేరు బలాల మీద జరిగే మంచి చెడులను తెలియజేస్తూ పంచాంగ పఠనం చేశారు. కొత్త సంవత్సరంలో రాశి ఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో పండితులు వివరించారు.

పుల్లలచెరువు: శ్రీ క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉగాది పండగను పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో గాంధీ కళాక్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీని ఆర్యవైశ్య సంఘం సభ్యులు కె.రఘు, యు.హనుమంతరావు, జి.గురునాథంలు ప్రారంభించారు. కమిటీ సభ్యులు బాలరామాంజనేయులు, డిష్ చిన్నా, కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ ఆదెమ్మ పాల్గొన్నారు.

దొనకొండ: శ్రీ క్రోధి నామ సంవత్సరం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉగాది సంబరాలు చేసుకున్నారు. ఈ ఏడాది రైతులు పొలాల్లో ఏరువాక సాగారు. పూజారులతో పంచాంగం చెప్పించుకున్నారు. పేరు బలాలు చూపించుకున్నారు. కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలు ధరించారు. స్థానిక అడ్డురోడ్డులోని ఆనంద ఆశ్రమంలో భక్తులు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గిద్దలూరు రూరల్: ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో మంగళవారం అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు. మండలంలోని ముండ్లపాడులో మాజీ సైనికుల ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయం, శ్రీవాసవికన్యకా పరమేశ్వరి ఆలయం, పట్టాభిరామ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

పెద్దదోర్నాల: శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. షడ్రుచుల సమ్మేళనంతో నూతన తెలుగు సంవత్సర సంబరాలు పెద్దదోర్నాలలో అంబరాన్నంటాయి. ఉగాది పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలు వైష్ణవ, శైవక్షేత్రాలు భక్తజనంతో పోటెత్తాయి. నూతన సంవత్సరాన అంతా శుభం కలగాలని వేలాది మంది భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జాము నుంచే స్వామి వారికి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి సుదర్శనాచార్యులు అభిషేకాలు, సహస్రనామార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని వెండి అభరణాలతో, పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రముఖులు స్వామి వారిని దర్శించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రసాదరావుకు ఉగాది పురస్కారం

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని లక్కవరం శ్రీప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం అర్చక స్వామి నడింపల్లి సాంబ సదా ప్రసాదరావుకు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు. మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా ఒంగోలులో ప్రసాదరావుకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, దేవదాయ ధర్మాదాయ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి పాల్గొని సన్మానించారు.


మార్కాపురం చెన్నకేశవాలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు


పుల్లల చెరువులో ఉగాది పచ్చడి పంపిణీ


గొట్లగట్టులో పంచాంగశ్రవణం వింటున్న ప్రజలు


కొనకనమిట్ల : ఎడ్ల బండిపై ఆలయానికి వెళ్తున్న రైతులు


తర్లుపాడు వేణుగోపాల ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న భక్తులు


ఆనంద ఆశ్రమంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

రాష్ట్రాభివృద్ధే జగనన్న లక్ష్యం


గొల్లపాలెంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: పేదల అభివృద్ధే లక్ష్యంగా జగనన్న పాలన కొనసాగుతోందని వైఎస్సార్ సీపీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మా ఊరికి మా శివన్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొల్లపాలెం, కాటంవారిపల్లె, పేరంబొట్లపాలెం గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి మంగళవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. మహిళలు హారతులిచ్చి పూల వర్షంతో స్వాగతం పలికారు. యువకులు ఆనందంతో నృత్యాలు చేశారు. ముళ్లపాటి రాధిక అనే వికలాంగురాలికి మూడు చక్రాల సైకిల్ సాయం చేయాలని వెంకాయమ్మను ఆ బాలిక తల్లిదండ్రులు రాజేశ్వరి, పెద్ద శ్రీను కోరగా అందుకు ఎన్నికల అనంతరం సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ 2014లో సుమారు 600 ఎన్నికల హామీలు ఇచ్చిన చంద్రబాబు ఎన్నికల అనంతరం ఆరు హామీలైనా నెరవేర్చారా..అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం ఎన్ని కష్టాలు ఎదురైనా నూరు శాతం అమలు చేశారని కొనియాడారు. ఎన్నికల వేళ మరో కొత్త నాటకానికి చంద్రబాబు తెరలేపారన్నారు. అబద్ధాల హామీలను వల్లె వేస్తున్నారన్నారు. ప్రజలు గమనించి మంచి చేసిన వారికే మద్దతు ఇవ్వాలని బూచేపల్లి కోరారు. యాదవ రాజుల కోరిక మేరకు ఎన్నికల అనంతరం పొట్టేలు పందేలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 18న తాను నామినేషను వేస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో తనకు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తమతోపాటు వైఎస్ జగన్‌మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ముప్పా చిన్న శ్రీనివాసులు, బొరిగర్ల రమేష్, దుగ్గి బంగారు రెడ్డి, దుగ్గి రామకోటిరెడ్డి, బొరిగర్ల శ్రీను, ముప్పా గిరిబాబు, పోతిరెడ్డి నాగిరెడ్డి, ముప్పా శ్రీనివాసులు, ముప్పా వెంకటేశ్, సారెడ్డి నాగిరెడ్డి, కానాల వెంకటరెడ్డి, ఆవుల పాపారావు, గుమ్మడి చలపతి, జె.లింగరాజు, జె.బంగారయ్య, ఎన్.పెద్ద వెంకటేశ్వర్లు, సొసైటీ ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి, ఎంపీటీసీ ఆవు లక్ష్మి వెంకటరెడ్డి, కె.రమణారెడ్డి, కె.కోటిరెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, కె.గోవర్ధనరెడ్డి, ఎన్.రమణారెడ్డి, కె. రాజశేఖరరెడ్డి, కె.పెన్నారెడ్డి, కె.పెద్దిరెడ్డి, పి. వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, జిల్లా రైతు విభాగం కన్వీనర్ మేరువ పిచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ షేక్ షకీల అమీన్‌బాషా, బుజ్జి, మండల కన్వీనరు వైపీ సుబ్బయ్య, జేసీఎస్ కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు బుల్లం వెంకట నర్సయ్య, కానాల శివారెడ్డి, సర్పంచులు కాసు భాస్కరరెడ్డి, బొమ్మనబోయిన మహేష్, ఎం.నాగేశ్వర రావు పాల్గొన్నారు.


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి

వైఎస్సార్ సీపీలోకి 40 కుటుంబాలు చేరిక

ముండ్లమూరు: మండలంలోని ఈదర పంచాయతీ పరిధి కొమ్మవరం గ్రామంలోని టీడీపీకి చెందిన 40 కుటుంబాలు దర్శిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కాసు అంజిరెడ్డి, కాసు శ్రీనివాసరెడ్డితో పాటు మరో 40 కుటుంబాల వారికి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల వారికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా అందించనున్నట్లు పేర్కొన్నారు. జగనన్న మళ్లీ సీఎం అయితేనే మనందరికి మంచి రోజులొస్తాయన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు అన్ని వేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామన్నారు. గ్రామంలోని అందరూ నాయకులు కలిసి పని చేయాలన్నారు. భవిష్యత్‌లో ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వంగల పద్మావతి శ్రీనివాసరెడ్డి, మున్నంగి సంజీవరెడ్డి, మారెళ్ల సుబ్బారెడ్డి, బండి నాగిరెడ్డి ఉన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం కోసం కృషి చేయాలి


ఎమ్మెల్యే కేపీతో ఎల్‌కోట పంచాయతీ నాయకులు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కంభం: గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఎల్‌కోట సర్పంచ్ మహ్మద్ బాషా, లింగోజిపల్లి, ఎల్ కోట గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులతో మంగళవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలో వివక్ష లేని పారదర్శక పాలన అందుతోందని, అటువంటి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కనాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. 40 రోజుల్లో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీ విజయం కోసం పాటుపడాలన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రతి సమస్యను తెలుసుకొని నియోజవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఉప సర్పంచి గోరె ఖాసిం, రావూరి రాజు, నర్రా వెంకటసుబ్బయ్య, బొల్లు రాములు, బుద్దా వెంకటేశ్వర్లు, నాళి రాజయ్య, తెల్లదిన్నె కోటయ్య, సూరేపల్లి చెన్నయ్య, రంగయ్య పాల్గొన్నారు.

అల్లాహ్ బోధనలు అనుసరణీయం


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

- ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అన్నా

తర్లుపాడు: ప్రతి ఒక్కరూ ఎదుటివారిపై ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం తర్లుపాడులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ముస్లింలు రంజాన్ పండగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో సుఖశాంతులు నెలకొనేందుకు అల్లాహ్ బోధనలు అనుసరణీయమన్నారు. ఆయన వెంట ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ అంకమ్మ, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, ఏఎంసీ డైరెక్టర్ పీఎల్పీ యాదవ్, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు పెద్దమస్తాన్, పార్టీ నాయకులు కె.రామకృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎబినేజర్, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ఉన్నారు.

కాటమరాజుకు తాటిపర్తి ప్రత్యేక పూజలు


బొల్లావును ఊరేగిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి

పెద్దారవీడు: మండల పరిధిలో గుండంచర్ల పంచాయతీ నల్లమల అడవిలో వెలసిన శ్రీ వేనూతల కాటమరాజుస్వామి, గంగాభవానీలకు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన ఆలయ ప్రాంగణంలో బొల్లావును ఎత్తుకొని కొద్దిసేపు ఊరేగించారు. కాటమరాజుస్వామి జీవిత చరిత్రను ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాటిపర్తికి స్వాగతం పలికి శాలువాతో కమిటీ సభ్యులు సన్మానించారు. ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్ యాదవ్, త్రిపురాంతకం పార్టీ మండల కన్వీనర్ శింగారెడ్డి పోలిరెడ్డి, ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, ఆలయ చైర్మన్ పల్లెబోయిన వెంకటరాజు యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన తిరునాళ్ల

మండలంలోని గుండంచర్ల సమీపంలో నల్లమల అడవిలో వెలసిన శ్రీ వేనూతల కాటమరాజుస్వామి, గంగభవానీల తిరునాళ్ల మంగళవారం తెల్లవారు జామున ముగిసింది. జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి సోమవారం రాత్రికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయం ప్రాంగణం కిక్కిరిసింది. ఆలయం ప్రాంగణంలో మహిళలు నైవేద్యం తయారు చేసి స్వామి వారికి సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆలయం చుట్టూ తిరుగుతున్న బొల్లావుల ఊరేగింపు ప్రత్యేక అకర్షణగా నిలిచింది. ఊరేగింపు అనంతరం స్వామి దగ్గర బొల్లావులు అన్ని ఒకే చోట కొలువు తీరుతాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నేడు భక్తులకు అన్నదానం

మార్కాపురం రూరల్: మార్కాపురం రైల్వే స్టేషన్ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు భోజన వసతి మిత్ర బృందం అధ్యక్షుడు చక్కా మాలకొండ నరసింహారావు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం నుంచి వచ్చే కన్నడ భక్తులకు గత పదేళ్లుగా చక్కా మాలకొండ నరసింహారావు, ఊటుకూరి రామకృష్ణ దాతల సహకారంతో అన్నదానం చేస్తున్నారు.

కాటంరాజు స్వామికి పూజలు

కొనకనమిట్ల: ఉగాది పండగను పురస్కరించుకుని మంగళవారం మండలంలోని చినమనగుండం గ్రామంలో కాటంరాజు, గంగాభవాని అమ్మవారికి పూజలు నిర్వహించారు. కుంకుమ బండ్లు కట్టి, బొల్లావులను గ్రామంలో ఊరేగించారు. గొట్లగట్టు కొండపై వేనూతల కాటంరాజు స్వామికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు. రాత్రికి అన్నదానం చేశారు.


గొట్లగట్టులో కాటంరాజు ఉత్సవంలో భక్తులు

అక్రమ మద్యం పట్టివేత

జరుగుమల్లి: అక్రమంగా ఆటోలో తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండల పరిధిలోని కె.బిట్రగుంట ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు ఓ ఆటోలో 100 క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని గుర్తించారు. తెలంగాణకు చెందిన బ్లూ విస్కీ క్వార్టర్ బాటిళ్లు 54, హనీబీ బ్రాందీ క్వార్టర్ బాటిళ్లు 16, అరిస్ట్రోకాట్ ప్రీమియం విస్కీ క్వార్టర్ బాటిళ్లు 10, స్టెర్లింగ్ రిజర్వ్ క్వార్టర్ బాటిళ్లు 15, విస్కీ బాటిళ్లు 5 మొత్తం 100 బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఘనంగా అంకమ్మతల్లి కొలుపులు

దర్శి: మండలంలోని బండివెలిగండ్లలో అంకమ్మతల్లి కొలుపులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని పూల మాలలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో డప్పు వాయిద్యాలతో సంబరాలు చేసుకుని అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.


ప్రత్యేక పూజలు అందుకుంటున్న అమ్మవారు